పకడ్బందీగా ఎన్నికల నిబంధనలు

నోడల్ అధికారులకు జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశాలు

మేడ్చల్, మార్చి 16(నమస్తే తెలంగాణ): ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ నోడల్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన క్రమంలో శనివారం వివిధ విభాగాల నోడల్ అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్, ప్రైవేట్ స్థలాల్లో ఉన్న పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, అడ్వర్టయిజ్‌మెంట్, కటౌట్స్‌ను తొలగించాలన్నారు. జిల్లాలోని కంట్రోల్‌రూమ్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలని, అలాగే సి విజిల్ యాప్ ఫిర్యాదులను వంద నిమిషాల్లో పరిష్కరించాలని సూచించారు. ఎంసీసీ బృందాలు క్షేత్రస్థాయిలో నిబంధనలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ వెల్లడించారు.

ప్రజావాణి రద్దు..

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని రద్దు చేసినట్లు కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి యథావిధిగా నిర్వహిస్తామన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, జిల్లా యంత్రాంగానికి సహకరించాలని మేడ్చల్ కలెక్టర్ కోరారు.

మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

ప్యూరిఫికేషన్ ప్రత్యేక విధానం

సిటీబ్యూరో, మార్చి 16(నమస్తే తెలంగాణ): ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ప్యూరిఫికేషన్, సెపరేషన్ ప్రక్రియను నిర్వహించేందుకు అనువైన విధానాన్ని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ డెవలప్ చేసింది. సీనియర్ సైంటిస్ట్ డా. ఎస్ శ్రీధర్ నేతృత్వంలోని పరిశోధన బృందం చేపట్టిన అధ్యయనాన్ని తాజాగా ప్రముఖ కెమికల్ పరిశోధన జర్నల్ సైన్స్ డైరెక్ట్‌లో ప్రచురితమైంది. ఈ పరిశోధన గ్రంథంలో ఇథైల్ ప్రొపియోనేట్ క్యాటలైటిక్ మేమ్బ్రేన్ రియాక్టర్-సెపరేటర్ వ్యవస్థ గురించి వివరించారు.ఈ అధ్యయనం ద్వారా నీటి శుద్ధితో పాటు, రసాయనాల మిశ్రమాలను సమర్థవంతంగా వేరు చేయడానికి అవసరమైన విధానం అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు.

ఏడు రోజుల కస్టడీకి ప్రణీత్ రావు

నాంపల్లి కోర్టులు, మార్చి 16(నమస్తే తెలంగాణ): గత ప్రభుత్వ హయాంలో ఉన్న అధికారులపై కేసులు నమోదు చేయడం ఆనవాయితీగా మారిందని, పోలీసు అధికారికేలేని భద్రత సామాన్య పౌరుడికి ఎలా ఉంటుందని ప్రత్యేక నిఘా విభాగం మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు తరపు న్యాయవాది కోర్టులో శనివారం వాదనలు వినిపించారు. 10 రోజుల కస్టడీకి అప్పగించాలని ఏసీపీ వెంకటగిరి సమక్షంలో పీపీ కోర్టుకు సమర్పించిన పిటిషన్‌పై 14వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కన్నయ్యలాల్ విచారణ చేపట్టారు. 7 రోజుల కస్టడీకి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం ప్రణీత్ రావును జైలు నుంచి పంజాగుట్ట పోలీసు అధికారుల కార్యాలయానికి తరలించనున్నారు. డిసెంబర్4, 2023లో సీసీ టీవీలు, హార్డ్ డిస్కులతోపాటు ఇతర పరికరాలను ధ్వంసం చేసినప్పుడు ఆయనపై కేసు ఎందుకు నమోదు చేయలేదని ప్రణీత్‌రావు తరపు న్యాయవాది పోలీసులను ప్రశ్నించారు.

హాస్టల్ నిర్వాహకుడు ఆత్మహత్య

శేరిలింగంపల్లి, మార్చి 16: హాస్టల్ నిర్వహిస్తున్న ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ శోభన్ బాబు కథనం ప్రకారం...ఏపీ అంబేద్కర్ కోనసీమ జిల్లా, గన్నవరం మండలం ఎర్రంశెట్టి వారిపాలెంకు చెందిన ఎం.దుర్గాప్రసాద్(29) గచ్చిబౌలి వీధినంబర్-3లో సంవత్సర కాలంగా శ్రీదుర్గామెన్స్ పీజీ హాస్టల్ నిర్వహిస్తున్నాడు. శనివారం హాస్టల్‌లో సీలింగ్ ప్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియవని, ఘటనా స్థలంలో ఎలాంటి వివరాలు లభించలేదని పోలీసులు పేర్కొన్నారు. హాస్టల్ అద్దె విషయంలో కొంత కాలంగా భవన యజమానికి, దుర్గాప్రసాద్‌కు వివాదం నడుస్తుందని ప్రాథమిక విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహన్ని ఉస్మానియాకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

మర్రి తరుణ్ (ఫైల్)

తాను మరణిస్తూ..ఆరుగురికి ప్రాణదానం

ఖైరతాబాద్, మార్చి 16: తాను మరణించి.. ఆరుగురికి ప్రాణదానం చేశాడు ఓ యువకుడు. నల్గొండ జిల్లా చౌటుప్పల్‌కు చెందిన మర్రి తరుణ్ (20) ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ నెల 12న బైకు పైనుంచి కింద పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. లక్డీకాపూల్‌లోని అవేర్ గ్లోబల్ హాస్పిటల్‌లో చేర్పించారు. ఈ నెల 15న బ్రెయిన్ డెడ్‌గా వైద్యులు నిర్ధారించారు. కుటుంబ సభ్యులను కలిసిన జీవన్‌దాన్ ప్రతినిధులు అవయవదానం గూర్చి వివరించగా వారు అందుకు అంగీకరించారు. ఆయన శరీరం నుంచి కాలేయం, గుండె, రెండు మూత్రపిండాలు, కండ్లు సేకరించారు.

పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

ఈ నెల 18 నుంచి పరీక్షలు

మేడ్చల్, మార్చి16(నమస్తే తెలంగాణ): ఈ నెల 18 నుంచి వచ్చే నెల 2 వరకు నిర్వహించే పదో తరగతి పరీక్షలకు విద్యాశాఖ సర్వం సిద్ధం చేసింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి 46, 834 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా.. జిల్లాలో 231 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12: 30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. విద్యార్థులకు సంబంధించిన హాల్ టికెట్‌లను పాఠశాలలకు చేరవేశారు. లేదా www.bse,telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా హాల్ టికెట్‌లను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ఉదయం 8: 35 నిమిషాల వరకు హాజరయ్యేలా ఏర్పాట్లు చేసుకోవాలని మేడ్చల్ జిల్లా విద్యాధికారి విజయకుమారి సూచించారు. పరీక్షా కేంద్రాలకు మొబైల్స్, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని తెలిపారు. 24,034 మంది బాలురు, 23,372 మంది బాలికలు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు.

ఎంబీబీఎస్ పట్టా లేకుండా ఆస్పత్రుల నిర్వహణ

ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

బంజారాహిల్స్,మార్చి 16: ఎంబీబీఎస్ పట్టా లేకుండా క్లినిక్ నిర్వహిస్తూ వైద్యసేవలు అందిస్తున్న ఇద్దరు వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదైంది. పోలీసుల వివరాల ప్రకారం...నిబంధనలకు విరుద్ధంగా క్లినిక్‌లు నిర్వహిస్తున్నారని ఫిర్యాదులు అందడంతో తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్‌కు చెందిన విజిలెన్స్ విభాగం అధికారులు ఫిలింనగర్‌లో తనిఖీలు చేశారు. ఫిలింనగర్ రోడ్ నం.7లో రాధాకృష్ణ అనే వ్యక్తి క్లినిక్ ఏర్పాటు చేసి ఇన్‌పేషెంట్లకు చికిత్స అందిస్తున్నట్లు గుర్తించారు. అలాగే రోడ్ నం.8లోని సబ్‌స్టేషన్ ఎదురుగా రాజగోపాల్ అనే వ్యక్తి రాజశ్రీక్లినిక్ పేరుతో ఆస్పత్రి నడిపిస్తున్నట్లు తనిఖీల్లో బయటపడింది. ఎంబీబీఎస్ పట్టా లేకుండా ఇన్‌పేషెంట్లకు చికిత్స చేయడం చట్ట విరుద్ధమని, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిద్దరిపై చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ అధికారి డా.సీహెచ్.హనుమంతరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు వేర్వేరుగా ఐపీసీ 420 సెక్షన్‌తో పాటు 22 రెడ్‌విత్ 20(2) ఆఫ్ టీఎస్ ఎమ్‌పీఆర్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

రేషన్‌ను నిర్లక్ష్యం చేస్తే డీలర్‌షిప్ రద్దు

కొండాపూర్, మార్చి 16 : ప్రజా పంపిణీ (రేషన్)లో నిర్లక్ష్యం వహిస్తే డీలర్‌షిప్ రద్దు చేయడం ఖాయమని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ మాచన రఘునందన్ హెచ్చరించారు. శనివారం శేరిలింగంపల్లి మండల పరిధిలోని తారానగర్‌లో చౌక ధరల (346) దుకాణాన్ని తనిఖీ చేయగా, సరుకుల పంపిణీ సరిగా చేయకపోవడమే కాకుండా, రేషన్ నిర్వహణ అంతంత మాత్రంగా కొనసాగిస్తున్నట్లు ఫిర్యాదులు అందాయని తెలిపారు. నెలల తరబడి దుకాణాన్ని తీయకుండా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నట్లు గుర్తించి తాత్కాలికంగా సీజ్ చేసినట్లు చెప్పారు. రేషన్ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని, కనీసం తనిఖీ చేయాల్సిన అవకాశం కూడా లేకుండా పోయిందని, ఇలాగే కొనసాగే దుకాణాలకు సీజ్ తప్పదని హెచ్చరించారు. రేషన్ డీలర్లు ప్రజా పంపిణీలో నిబంధనలు పాటిస్తూ, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు.



తారానగర్‌లోని రేషన్ దుకాణం (346)ని సీజ్ చేసిన అధికారులు

ఎంపిక ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అనుదీప్

'గాంధీ'లో వైద్య పోస్టుల భర్తీ

బన్సీలాల్‌పేట్, మార్చి 16 : సికింద్రాబాద్‌లోని గాంధీ వైద్య కళాశాలలో కాంట్రాక్ట్ పద్ధతిలో 121 మంది వైద్య పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూల ప్రక్రియ శనివారం నిర్వహించారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, గాంధీ దవాఖాన సూపరింటెండెంట్, అదనపు డీఎంఈ డాక్టర్ ఎం.రాజారావు, గాంధీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.రమేశ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ రవీందర్ కుమార్, డాక్టర్ కృష్ణమోహన్ అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. గాంధీ దవాఖాన, వైద్య కళాశాలలోని 22 విభాగాల్లో ప్రొఫెసర్లు 3, సహాయ ప్రొఫెసర్లు 74, సీనియర్ రెసిడెంట్లు 37, ట్యూటర్లు 8 కలిపి మొత్తం 122 ఖాళీలు ఉండగా, శనివారం జరిగిన ఇంటర్వ్యూల్లో 96 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన వైద్యులకు గౌరవ వేతనం, కాంట్రాక్ట్ పద్ధతిలో వచ్చే ఏడాది మార్చి 31 వరకు పనిచేసేలా నియమించామని అధికారులు తెలిపారు.

ఫోర్జరీ పత్రాలతో భవన నిర్మాణ అనుమతులు

చీటింగ్ కేసు నమోదు

బంజారాహిల్స్,మార్చి 16: ప్రభుత్వ స్థలాన్ని కాజేసేందుకు ఫోర్జరీ పత్రాలతో బిల్డింగ్ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్న వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదైంది. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం... బంజారాహిల్స్ రోడ్ నం.5లో నివాసం ఉంటున్న మహ్మద్ మిదాత్ మిర్జా అనే వ్యక్తి తన స్థలానికి ఆనుకున్న కొంత యూఎల్‌సీ స్థలాన్ని కలుపుకుని ఇటీవల భవన నిర్మాణ అనుమతులకు దరఖాస్తు చేశాడు. ఈ స్థలాన్ని క్రమబద్ధీకరణ చేసుకోలేదని, ఈ స్థలంలో నిర్మాణాలు చేపట్టడానికి వీలులేదని జిల్లా కలెక్టర్ దరఖాస్తులను తిరస్కరించారు. అయినా పట్టించుకోకుండా కొండలను తవ్వేస్తూ చదును చేస్తున్నారు. ప్రభుత్వ స్థలం చుట్టూ బ్లూషీట్లు ఏర్పాటు చేసుకుని బోర్డును సైతం తొలగించారు. దీంతో ఫోర్జరీ పత్రాలతో దరఖాస్తు చేసుకున్న మహ్మద్ మిదాత్ మిర్జాపై చర్యలు తీసుకోవాలని షేక్‌పేట తాసీల్దార్ అనితారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతడిపై ఐపీసీ 447, 427,420, 468తో పాటు పీడీపీపీ యాక్ట్ కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

ట్రాఫిక్ పీఎస్ ప్రతిపాదిత స్థలం ఆక్రమణ

బంజారాహిల్స్,మార్చి 16: ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తిపై ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం... షేక్‌పేట మండలం షేక్‌పేట గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 179 టీఎస్ 15/2, బ్లాక్ -ఎం, వార్డ్ 13లో సెవెన్ టూంబ్స్ రోడ్డులో సుమారు 1340 గజాల ప్రభుత్వ స్థలం ఉంది. ఈ స్థలంలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. కాగా సయ్యద్ ఇమాద్ అహ్మద్, సయ్యద్ ఫవాద్ అహ్మద్ ఈ స్థలం చుట్టూ ఉన్న ప్రహరీని కూల్చివేసి ఆక్రమణలకు పాల్పడటంతో పాటు నిర్మాణ పనులు చేస్తున్నారు. సమాచారం అందుకున్న షేక్‌పేట మండల రెవెన్యూ సిబ్బంది ఇటీవల పనులను నిలిపివేయించారు. నిందితులపై చర్యలు తీసుకోవాలని షేక్‌పేట తాసీల్దార్ అనితారెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో ఐపీసీ 447, 427 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

వైరం షూటింగ్ ప్రారంభం

మల్లాపూర్, మార్చి 16: మల్లాపూర్ డివిజన్ నెహ్రూనగర్ హనుమాన్ విగ్రహం వద్ద శనివారం వైరం సినిమా షూటింగ్‌కు ముహూర్తం క్లాప్ కొట్టి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు ఎం.శ్రీకాంత్, నటీనటులు హీరో మనీష్, దుర్గయ్య, మహేశ్, దేవ్, రాము, హీరోయిన్ ప్రియ, కెమెరామెన్ అరుణ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

భూగర్భ జల పరిశోధన
★రేడియానిక్ స్కానర్ ద్వారా శాస్త్రీయంగా పరీక్షించి, నమ్మకంగా బోర్ పాయింట్ చూపబడును. G.విఠల్ రెడ్డి, హైదరాబాద్. సంప్ర: 9490079964, 8179113038. NT-313080

PACKERS & MOVERS
★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319968

PEST CONTROL
★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-319960
★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319766

GOLD FINANCE
★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319987

FINANCIAL SERVICES
★With / Without Income Proof & Building Permission Plan. Plot / House Purchase / Constn. / Mortgage / Takeover & Topup / NRI / Existing Industry with Latest 1 Yr. Registered Documents & without Old Link Documents can be processed. Ultimate Finsers. Ph: 9246578746. NT-313899
★Without I.T. Returns, Cash Sal, Cibil issues, Latest Registration Documents provide Home & Mortgage, Car Loans from Banks $ NBFC. Ph: 9618515325 / 9989685880. NT-319958

TOURS & TRAVELS
★29/03 - రామేశ్వరం, అరుణాచలం 22 యా॥, 10 రో॥; ★29/04 - భువనేశ్వర్, గిరిజాదేవి శక్తి పీఠం, బైద్యనాథ్, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య 12 రో॥; ★03/05 - గోరఖ్‌పూర్, కాశీ, నేపాల్, ముక్తినాథ్ 13 రో॥ మరియు బద్రి, కేదార్, అష్టవినాయకులు, కర్ణాటక, మీకు కావలసిన యాత్రలకు సంప్ర॥ భాస్కరరావు, 9848486847. NT-319796

MEANS OLD AGE HOME
★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311865

EDUCATION
★Dear Science and Maths Teachers around Himayat Nagar "To Scale Greater Heights" in your Career Whats App your details on 6309824365. NT-319784

LEASE
★G+3 (8000 Sft.) Commercial Building for Lease for Colleges and Coaching Centers (Existing College Running), Nagarjuna Nagar, Kamma Sangham Road, Ameerpet-73. Contact: 9866079219. NT-319780

FOR SALE
★100 Members Capacity Boys Hostel & Hotel for Sale, Thumkunta. 9502565620. NT-311869

PLOT FOR SALE
★వరంగల్ హైవే కేవలం 6 లక్షలకే 121 చ॥గ॥లు & చిన్న కందుకూరు DTCP వెంచర్‌లో 8,999/- @ ఆలేరు మంతానపల్లి (V) & భోనగిరి HMDA 12,999/- Sq.yd. సంప్ర: 9652804848. NT-311969
★Area: ECIL Nagaram, 38 Lakhs Ready to Construct Plot for Sale, 133 Sq.yards size, 20/60 West Face just 1/2 Km. Nagaram X Road, Arvid Colony. Cont: 7981990642. NT-TK Amarnath
★గజం కేవలం 2,500/- మాత్రమే. రామోజీ ఫిలింసిటీ, ఇండస్ట్రియల్ పార్క్ దగ్గరలో అన్ని డెవలప్‌మెంట్లతో ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 8919577389. NT-311968
★Bhongiri Yadadri, Bibi Nagar, Near to National Highway 163 HMDA, DTCP, YTDA Layouts TS RERA below 20 to 30 laks, Resi & Comm. Plots. 7396369967 / 9676886571. NT-311810
★Gandipet: 900 Sq.yds. Commercial Plot for Sale. West Facing, 30 Ft. Rd., 130 Ft. Road Facing, Clear Property. 9885271600 / 9182559677. NT-319790
★L.B.Nagar, Chitra Layout, HUDA, Gated Community, 620 Sq.yds. Plot, 80 Ft. Road, Clear Property. 9885271600 / 9182559677. NT-319791
★కల్వకుర్తి మెయిన్ రోడ్‌లో DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ఓపెన్ ప్లాట్లు, Indp. ఇండ్లు, 1BHK, 2BHK హౌసెస్, Bank లోన్, స్పాట్ Registration. Ph: 7095344396. NT-319999
★Shamirpet, Medchal Dist.-194 Sq.yards - Plot for Sale. Akshita Inspiring Edge, Plot No. 44, HMDA Fully Developed Layout. Ph: 9703544199. NT-327963
★బీబీనగర్ to అనంతారం, కీసర & ECIL 100 ఫీట్ రోడ్‌కు LRSతో రెసిడెన్షియల్ ప్లాట్లు నియర్ AIIMS & RRR గ॥ కే॥ 4,000/- మాత్రమే. స్పా॥రి॥: 9032677876. NT-320389
★Open Plot 267 Sq.yrds, N/W Facing, Both 40' Road Facing, Aushapur, Near Highway Road, Ghatkesar. Ph: 9603159939. NT-311576
★కేవలం 6 లక్షలకే ప్లాట్ శ్రీగంధం చెట్లతోపాటు. కేవలం 8.50 లక్షల ప్లాట్‌తో ప్రతినెల రూ. 12,000/- రెంట్ నెలకు. 7893397527. NT-311590

యాదాద్రి To భద్రాచలం హైవే
★వరంగల్ హైవే భువనగిరి మండల్ HMDA లిమిట్స్‌లో గ॥కే॥ 4,499/- నియర్ 100 Ft. బస్ రోడ్, 16 మలబార్ మొక్కలతో, 24/7 సెక్యూరిటీ కాంపౌండ్‌వాల్, 5 గ్రా॥ Gold ఫ్రీ. లి॥ ఆఫర్: 7989909529. NT-320387

HMDA PLOTS
★వరంగల్ హైవే భువనగిరిలో HMDA & RERA Rs. 14,000/-, వంగపల్లిలో DTCP Resorts సౌకర్యంతో Rs. 11,000/-, జనగాంలో DTCP 6,000/-. స్పాట్ రిజిస్ట్రేషన్. 8464919899. NT-319744

HMDA & RERA PLOTS
★3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ॥ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456. NT-320386

FARM PLOTS FOR SALE
★GBR గ్రూప్ వారి అద్భుతమైన ఆఫర్: కే॥ 6,999/- VIJ హైవే రామోజీ ఫిలింసిటీ దగ్గరలో L.B.నగర్ నుండి 28 కి.మీ.లో సైట్ కలదు. గే॥ఆ॥డె॥ విత్ ఫ్రూట్స్ ప్లాంటేషన్ (17 రకాలు). Ph: 9989032598. NT-319748

లాంచింగ్ ఆఫర్
★బెంగుళూరు హైవే DTCP అప్రూవ్డ్ కేవలం: రూ. 9,999/-, వరంగల్ హైవే: రూ. 5,500/- & ఫాంప్లాట్లు: రూ. 2,500/-. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై సంప్ర: 9666703666. NT-320384

LAND FOR SALE
★7.06 Acres Agricultural Land for Sale with 100 Ft. Damber Road @ Jakkepally Village, Yalaal Mandal, 5 Km. from Tandur City, Vikarabad. Ph: 8464939940. NT-328313
★ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్ దగ్గర జగదేవ్‌పూర్ రోడ్‌కు 0.4 Kmలో 30 గుంటల Land అమ్మకమునకు కలదు. 1 గుంటకి 3 లక్షల 50 వేలు. Ph: 8897542838. NT-319990

LAND FOR SALE / RENT
★3500 Sy. Commercial Land with 8000 Sft. RCC Building suitable for Hospitals, Petrol Bunks, Institutions, Function Halls. Facing (240 rft), Vemulawada Bypass Road at Sapthagiri Colony, Karimnagar is for Sale/Rent. Call: 9515372251. NT-53090

FLAT FOR SALE
★Tirumalgiri: 2010 Sqft., East Facing, 3BHK, Fully Furnished Flat Ready for Sale in Manasarovar Heights, RTC Colony, Trimulgherry, Secunderabad. Ph: 9618234855. NT-311867
★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-327956
★Flat for Sale 3BHK West Facing, 1400 Sft. Luxury Flat, Very Prime Location, 5th Floor, Fully Furnished, 24 hrs. Water, Lift, Car Parking @ Karmanghat. Ph: 7989431204. NT-328303
★Luxury 2BHK Flats upto 1000 Sft. all Amenities. Sri Balaji Nilayam, Near Srikara Hospital, Peerzadiguda. 9848011755 / 9912211755. NT-319480
★Saleem Nagar Deluxe Furnished Flat for Sale in 1st Floor also 2 Deluxe Flats in Fifth Floor. Cont: 9247531835. NT-319481

RENTAL COMMERCIAL
★Lease/Rent Commercial Space 248 Sq.ft. Shutter. Office/Shop, 7,500/- per month at Maruthi Nagar, Kothapet, Satyanagar Bus Stop. Ph: 9866162435. NT-328304

HOUSE FOR SALE
★Shivanandapuri Colony, Nagaram, ECIL, G+1 2BHK, +2BHK W/F. 150 yds., 2500 Sft. 1.20 Cr. N/S 175 yds., 2800 Sft. 1.40 Cr. 100%V, Ready to Occ. Ph: 9394837211, 9676621311. NT-599
★Kuntloor, GVR Colony, Beside Central Nursery, N/F, 2BHK Inde House Sale, All Amenities, 30 Feet Road, 100% Vastu, 70 Lakhs Negot: 8688813460. NT-311809
★కేవలం 39.50 లక్షలకే INDP. కలెక్టరేట్ రోడ్, మంగళ్‌పల్లి, ORR సాగర్ రోడ్. 7893397527. NT-311537

WANTED
★18 ఇయర్స్ నిండిన స్టూడెంట్స్, ఎంప్లాయిస్, బిజినెస్ పర్సన్స్ ఎవరైనా పార్ట్ టైం, ఫుల్ టైం చేసుకోదగ్గ బెస్ట్ బిజినెస్. Contact: 6300345929. NT-31181
★మాన్షన్ (జెంట్స్) టైలర్స్ కొరకు కటింగ్ మాస్టర్ మరియు కారిగర్ కావలెను @ టోలిచౌకి ఏరియా, హైదరాబాద్. సంప్రదించండి: 9440343609 / 8121857605. NT-328416
★అర్జెంట్‌గా కావలెను: అబిడ్స్, కింగ్ కోఠి మరియు బంజారా హిల్స్‌లోని ప్రముఖ హాస్పిటల్స్‌లో పనిచేయుటకు Female పేషెంట్ కేర్ అసిస్టెంట్లు మరియు హౌస్‌కీపింగ్ సిబ్బంది కావలెను. జీతం: Rs. 13,000/-+ESI/PF/GPA, 8 గంటలు డ్యూటీ/వీక్లీ ఆఫ్. 7673981961 / 9177853419. NT-96828
★సెక్యూరిటీ గార్డ్స్ M/F ASO, కంప్యూటర్ ఆపరేటర్, హౌస్‌కీపింగ్, ఆఫీస్ బాయ్, ఎక్స్ సర్వీస్‌మెన్, సెక్యూరిటీ గార్డ్స్ మియాపూర్. రూమ్ ఫ్రీ. 15-30 వేలు, ఏజ్: 50 ఇయర్స్ లోపు. All ఏరియాస్. ఫోన్: 9030121804. NT-313895
★Urgent Requirements Freshers/ Experienced Telecaller and Field Executive @ Forte Management Services, Golden Edifice, Khairtabad. Ph: 8722242029. NT-311543
★ప్రముఖ ISO Certified సంస్థ నందు పని చేయుటకు నిరుద్యోగ యువకులు ఆఫీస్ అసిస్టెంట్స్ మరియు టెలికాలర్స్, హెల్పర్స్ వెంటనే కావలెను. 7675910480. NT-319995
★Sales and Marketing for Branded Refractory Products. Qualification: Ceramic Engineering. Experience: Min. 2 years. Location: Hyderabad. Contact: 8667441404 / 9790007121. Mail id: babu@sriappenterprises.com NT-311640
★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5. NT-327958-All

FIELD SUPPORT ENGINEERS
★Hiring: Jetking Technologies (Ameerpet & Kukatpally) Field Support Engineers. Qlf: 10+2 H/W Related Course on Laptop and Desktops, Exp: 6m + above. Sal: 21K + Insu + Allow, Bike Must + Valid Licence. Contact: 9505342949, 9346968427. NT-319769

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్
★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319751

WANTED TEACHERS
★Wanted Adhoc Staff for CRPF Public School: Occupational therapist-01, Helper (Male)-01. Walk-in-Interview on 18-03-2024 (Monday) 09-00 AM. Please Check the details and further visit: www.crpfpublicschool.com, 040-27981257. Interested Candidates Walk-in-Interview with Original Documents at CRPF Public School, Group Center CRPF, Jawahar Nagar, Secunderabad-500 078, T.S. NT-2144
★SAGE SCHOOL (CBSE), Uppal Road, Medipally. Requires Experienced, Administrators, Front Office Executives, Student Counselors, Accountant, Passionate Teachers for all Classes & Subjects including Art, Computer, Skating. Attractive Salary. Walk-in-Interview on 16/03/24 to 18/03/24 from 9 am to 3 pm. 9010802229/9908783168 hr@sageschool.edu.in NT-320000

CHANGE OF NAME
★I, KANDUKURI HARIKA, D/o. Kandukuri Narsimha Reddy, R/o. 2-62, Almasguda-500 058, have Changed My Name and shall hereafter be known as KANDUKURI HARIKA REDDY. NT-PB
★I, KANDUKURI YUKTHA, D/o. Kandukuri Narsimha Reddy, R/o. 2-62, Almasguda-500 058, have Changed My Name and shall hereafter be known as KANDUKURI YUKTHA REDDY. NT-PB
★I, MANI S, D/o. S Dasarath, R/o. House No. 6-1-356/A, Flat No. 201, Sai Windsor Apartments, New Boiguda, Secunderabad, Hyderabad-500 003, T.S. Changed My Name as MAMIDI MANI SAGAR, W/o. Muralidhar Mamidi (Affidavit Dt. 13-03-2024). NT-311868

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857
చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205